నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
బుధవారం
30-07-2025
పేజీలు: 02



# 30 దేశాలపై సునామి ఎఫెక్ట్

## రష్యాలో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు

పసిఫిక్ మహాసముద్రంలో సునామీ బీభత్సం సృష్టించింది. రష్యాలో భారీ భూకంపంతో సునామీ విరుచుకుపడింది. 4 మీటర్ల వరకు రాకాసి అలలు ఎగసిపడ్డాయి. 30 దేశాలపై రష్యా సునామీ ఎఫెక్ట్ పడింది. అమెరికా తీరాలను సనామీ చుట్టేసింది. అలాస్కా, హవాయి, వాషింగ్టన్, ఓరెగాన్, నార్త్ కాలిఫోర్నియా, శాన్‌ఫ్రాన్సిస్కో, సౌత్‌కాలిఫోర్నియా తీరాలను సునామీ అలలు తాకాయి. జపాన్ తీరంలో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడ్డాయి. అత్యవసర సేవలకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది జపాన్. హవాయిలోని హోనోలులులో సునామీ సైరన్లు మోగించారు. తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సునామీ హెచ్చరికలతో భారత్ కాన్సులేట్ అలర్ట్ అయింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచనలు జారీ చేసింది. హెల్ప్‌లైన్ నెంబర్ 1-415-483-6629 ఏర్పాటు చేసింది. రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ ముంచెత్తింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. అయితే, వీటితో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. ఆ జాబితాను అమెరికా సునామీ వార్నింగ్ సిస్టమ్ విడుదల చేసింది. ఈక్వెడార్, రష్యా, వాయువ్య హవాయి ప్రాంతాల్లో 3 మీటర్ల కంటే ఎత్తయిన అలలు ఎగసిపడే అవకాశం ఉంది. 1 నుంచి 3 మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడే ముప్పు ఉన్న ప్రాంతాల్లో చిలీ, కోస్టారికా, ఫ్రెంచ్ పాలినేషియా, గువామ్, హవాయి, జపాన్, జార్విస్ ఐలాండ్, జాన్‌స్టన్ అటోల్, కిరిబాటి, మిడ్‌వే ఐలాండ్, పాల్మిరా ఐలాండ్, పెరూ, సమోవా, సోలోమన్ దీవులు ఉన్నాయి. అంటార్కిటికా, ఆస్ట్రేలియా, చుక్, కొలంబియా, కుక్ దీవులు, ఎల్ సాల్వడార్, ఫిజీ, గ్వాటెమాలా, ఇండోనేషియా, మెక్సికో, న్యూజిలాండ్, నికరాగ్వా, పనామా, పపువా న్యూగినీ, ఫిలిప్పీన్స్, తైవాన్ తదితర దేశాల్లో 0.3 నుంచి 1 మీటరు ఎత్తు వరకు అలలు వచ్చే అవకాశం ఉంది. ఇక 0.3 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో అలలు వచ్చే ముప్పు ఉన్న జాబితాలో బ్రూనై, చైనా, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, మలేసియా, వియత్నాం దేశాలు ఉన్నాయి. ఇప్పటికే అమెరికాలోని పశ్చిమ తీర రాష్ట్రాలతో పాటు న్యూజిలాండ్‌లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు.



## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది.ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని దూది వెంకటాపురంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోడిసెల శ్రీరాములు (45) రోజులాగే తాటిచెట్లు ఎక్కేందుకు వెళ్లాడు. చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. శ్రీరాములుకు భార్య భాగ్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



## ఎపీలో మద్యం స్కామ్... రంగారెడ్డిలో నగదు డంప్ పట్టివేత

ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది. అక్రమ మద్యం నగదు డంప్‌ను ఎపి సిట్ అధికారులు పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలో నగదును ఎపి సిట్ అధికారులు పట్టుకున్నారు. సులోచన ఫార్మస్ గెస్ట్‌హౌజ్‌లో 12 అట్టపెట్టెల్లో దాచిన రూ.11 కోట్ల నగదును పట్టుకున్నారు. రాజ్ కసిరెడ్డి సూచనల మేరకు నగదును 12 బాక్సుల్లో ఉంచినట్టు గుర్తించారు. నిందితుడు వరుణ్ పురుషోత్తమ్ వాంగ్మూలం ఆధారంగా ఎపి సిట్ సోదాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో ఎ40గా వరుణ్ పురుషోత్తమ్ ఉన్నాడు. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ ప్రాతపైనా విచారణ చేస్తున్నారు. రాజ్ కెసి రెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదును 12 అట్ట పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు అధికారులు గుర్తించారు. వరుణ్ పురుషోత్తమ్ నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ లో రూ.3500 కోట్ల పైగా అక్రమాలు జరిగినట్టు అధికారులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

## వార్ 2 నుంచి మొదటి పాట వచ్చేస్తోంది



యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద అయాన్ ముఖర్జీ భారీ ఎత్తున తెరకెక్కించిన చి త్రం 'వార్ 2'. ఐకానిక్ స్టార్‌లైన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోతోన్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. ఇప్పటికే విడుదల చేసిన టీ జర్, ట్రైలర్‌లు సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేస్తున్నాయి. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ సిం గిల్ అప్డేట్‌ను అయాన్ ముఖర్జీ ఇ చ్చారు. 'వార్ 2' దర్శకుడు అయాన్ ముఖర్జీ సోషల్ మీడియాలో 'వార్ 2' లోని మొదటి పాట 'ఆవన్ జావ న్' గురించి పోస్ట్ చేశారు. సూపర్ స్టార్స్ హృతిక్ రోషన్, కియారా అ ద్వానీ నటించిన ఈ రొమాంటిక్ సాంగ్ గురించి చిత్రయూనిట్ అప్డే ట్ ఇచ్చింది. బ్రహ్మాస్త్రలోని తన బ్లాక్ బస్టర్ పాట కేసరియా ఎంత గ్రాండ్ సక్సెస్ అయిందో అందరికీ తెలిసిందే. ఇక ఈ 'ఆవన్ జావన్' పాట కోసం ప్రీతమ్, అమితాబ్ భట్టాచార్య, అరిజిత్ సింగ్ అందరూ కలిసి ఈ ప్రత్యేకమైన పాట కోసం పని చేశారు. హృతిక్, కియారా కెమిస్ట్రీ ఈ పాటకు మరింత ప్రత్యేక ఆకర్షణ కానుంది.



## హాట్‌గా కవ్విస్తూ..

ఎంతో మంది ముద్దుగుమ్మలు కోటి ఆశలతో ఇండస్ట్రీలోకి అడుగుపెడతారు. అవకాశాల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఎన్నో ఆడిషన్స్ ఇచ్చి సినిమాల్లో ఛాన్స్ లు అందుకుంటూ ఉంటారు. అలాగే కొంతమంది షార్ట్ ఫిలిమ్స్ తో మెప్పించి ఆతర్వాత హీరోయిన్స్ గా అవకాశాలు అందుకున్నారు. అలాంటి వారిలో ఈ బ్యూటీ ఒకరు. పై ఫొటోలో ఉన్న బబ్లీ గర్ల్ ను గుర్తుపట్టారా.? ఎంత ముద్దుగా ఉందో కదా.. ఆమె ఇప్పుడు టాలీవుడ్ లో తోపు హీరోయిన్ ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే తొలి సినిమానే స్టార్ హీరో పక్కన ఛాన్స్ అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకుంది ఆ చిన్నది. ఇంతకూ ఆమె ఎవరంటే.. షార్ట్ ఫిలిమ్స్ నుంచి వచ్చిన హీరోలు, హీరోయిన్స్ తమ టాలెంట్ తో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# తనదైన బౌలింగ్ స్టైల్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పిన ధ్రువ

### 5 వికెట్స్ తీసి అరుదైన ఘనత

హెచ్సీఏ బి డివిజన్ క్రికెట్ పోటీలు నిర్వయించారు . హైదరాబాద్ యూనియన్‌తో జరిగిన హెచ్సీఏ బి డివిజన్ 2 రోజుల లీగ్‌లలో ధ్రువ అద్వైత్ 5 వికెట్స్ తీసి అరుదైన ఘనత సాధించాడు. 14.3 ఓవర్స్ లో 5/24 తీసుకున్న ధ్రువ. హైదరాబాద్ యూనియన్ 80.3 ఓవర్లలో 190/10 స్కోరు చేసింది. ధ్రువ ఆడడం వల్ల ఇంత తక్కువ స్కోర్ చేశారు. విజయ్ హనుమాన్ 68.2 ఓవర్లలో 191/7 స్కోరు చేసి విజయం సాధించింది. మ్యాచ్ లో ధ్రువ అదరగొట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్ యూనియన్ పై విజయ్ హనుమాన్ క్రికెట్ క్లబ్ ఘన విజయం!




# అరడజను సినిమాలతో బిజీ

రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ క్రేజీ ఆఫర్స్ అందుకుంటుంది ఈ వయ్యారి భామ. మిరాయ్ చిత్రంలో మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపిస్తున్నాడు.



## ఈడీ విచారణకు

# హాజరైన ప్రకాశ్ రాజ్



ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ బెట్టింగ్ యాప్ కేసులో నేడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల మేరకు బుధవారం ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు. కాగా, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాల్సి ఉంది.



## తెలంగాణ గొర్రెల స్కాం.. బీఆర్ఎస్ హయాంలో

# రూ.700 కోట్ల అవినీతి వెలుగులోకి

తెలంగాణలో గొర్రెల పంపిణీ పథకం పేరుతో చోటు చేసుకున్న భారీ అవినీతి వ్యవహారం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ స్థాయిలోనూ చర్చనీయాంశంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన ఈ పథకం ద్వారా పేద గొర్రెలకాళ్లకు ఆర్థికంగా సహాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, వాస్తవంలో మాత్రం వేల కోట్ల రూపాయలు నల్లధనంగా మారినట్టు ఆరోపణలు వచ్చాయి. అవినీతి నిరోధక శాఖ (ACB) విచారణలో ఇప్పటివరకు దాదాపు రూ.౭00 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలు జరిగినట్టు గుర్తించబడింది. పథకం అమలులో అకౌంటింగ్ లోపాలు, డూప్లికేట్ బిల్లులు, పేర్ల రిపిటేషన్ వంటి అనేక అవకతవకలు వెలుగు చూశాయి. దీంతో ఈ పథకం వెనుక పెద్ద ఎత్తున ముడుపుల వ్యవహారం నడిచినట్లు ఆరోపణలు ఎక్కువయ్యాయి. ప్రస్తుతం ఈ స్కాంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) కూడా గంభీరంగా దర్యాప్తు చేపట్టింది. పలువురు మాజీ అధికారులతో పాటు కొంతమంది రాజకీయ నాయకులను ప్రశ్నించేందుకు సిద్ధమవుతోంది. నిజమైన నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నది ప్రజల ఆకాంక్షగా మారింది. ఈ స్కాం ఎలా పరిణమిస్తుందో, ఎవెవరు ఈ అవినీతికి బాధ్యత వహించబోతున్నారో సమయం తేల్చనుంది.




## తెలంగాణకు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు..

# పర్యావరణ రక్షణతో రవాణా రంగంలో కొత్త ఒరవడి

వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య తెలంగాణ రాష్ట్రానికి ౨,800 ఎలక్ట్రిక్ బస్సుల మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనను ఆమోదించాలని పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ రక్షణను ప్రోత్సహిస్తాయని, అలాగే తెలంగాణ రవాణా రంగానికి నూతన శక్తిని అందిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం రాష్ట్రంలో స్థిరమైన రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.

ఈ ప్రశ్నకు స్పందిస్తూ, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, కేంద్రం ప్రస్తుతం ప్రామాణిక GCC (Gross Cost Contract) మోడల్‌ను మాత్రమే ఆమోదిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిపాదించిన హైబ్రిడ్ మోడల్ పథకంలో భాగం కానందున, ఇది ఇంకా పరిశీలనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ హైబ్రిడ్ మోడల్‌పై కేంద్రం మరింత సమీక్ష చేసిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

ఈ పథకం ఆమోదం పొందితే, తెలంగాణలో రవాణా రంగంలో గణనీయమైన మార్పులు సంభవించే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా కాలుష్య రహిత రవాణా సేవలు అందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభిస్తాయి. ఈ ప్రతిపాదనపై కేంద్రం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని, రాష్ట్ర ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు ఆశిస్తున్నారు.



# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ : చిత్తారు నాగేశ్వర్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని బీసీ సంఘం ఖమ్మం జిల్లా నాయకుడు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ మధిర పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు స్థానిక సంస్థల్లో 4౨ శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు రిజర్వేషన్ ఏర్పాటు చేయకుండా, నెపాన్ని బీజేపీపై నెట్టి కాంగ్రెస్ డ్రామాలు ఆడుతూ బీసీ ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. పార్లమెంట్‌లో చట్టం చేయకుండా బీసీ రిజర్వేషన్ ఆమోదానికి అవకాశం ఉండదని తెలిసి కూడా ఎన్నికల ముందు దొంగ హామీలు ఇచ్చారని మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి రాష్ట్రపతికి పంపించి మరలా ఇక్కడ ఆర్డినెన్స్ పేరుతో దొంగ నాటకం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ న్యాయ సలహాకు పంపడం ద్వారా కాంగ్రెస్ ఆడిన నాటకం బయటపడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం అనేది ఒక నాటకమే అన్నారు. బీజేపీ వారు బీసీ జాబితాలో ముస్లింలు ఉన్నారని, తాము దానికి సపోర్టు ఇవ్వమని కాంగ్రెస్‌తో కలిసి నాటకం ఆడుతుందన్నారు. రాబోయే కాలంలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 4౨ శాతం రిజర్వేషన్ కోసం పోరాటం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 8న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ ద్వారా తమ పోరాటం ఉధృతం కానున్నట్లు చెప్పారు. పోరాటాల ద్వారా బీసీ హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను, చేతగానితనాన్ని ప్రతి బీసీ ఇంటికి వెళ్లి తెలుపనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి అరిగ శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ వై వి. అప్పారావు, మాజీ సర్పంచులు మేడిశెట్టి నాగేశ్వరరావు, సవరం వెంకటేశ్వర్లు, చింతల కృష్ణ, బీసీ నాయకులు ముత్తవరపు ప్యారి, మునగా వీరబాబు, చీదిరాల రాంబాబు, లంకెమల్ల నాగేశ్వరరావు, నాగుల వంచ రామారావు, మెట్టెల ప్రసాదు, కంచం గోపి, సంపసాల కొండ, ఆరుద్ర కొండలరావు, కోలా కొండ, శివ, రాంబాబు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి స్కీమ్.. త్వరలోనే అకౌంట్లోకి రూ. 2500!



తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూ స్ చెప్పనుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన 'మహాలక్ష్మి స్కీమ్'ను త్వరలో అమలు చేయనుంది. ఈ స్కీంలో భాగంగా 18 ఏళ్లు దాటిన మహిళలందరికీ నెలకు రూ. ౨500 ఖాతాల్లో జమ చేయనుంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుండటంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతోంది. ఈ నేపథ్యంలో త్వరలోనే మహాలక్ష్మి స్కీమ్ పై కూడా ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.